


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**ఆదిలాబాద్**

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 21 మే 2025 పేజీలు 05


# భూభారతి చట్టం ప్రజలకు అంకితం






◆ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు ◆ భూభారతి చట్టం దేశానికే ఆదర్శం◆ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో


వ్యక్తులకు ఆధార కార్డు

## భూములకు భూధార్ కార్డు..!!

**- కొత్త రెవిన్యూ చట్టంలో భూధార్ కార్డుకు ప్రత్యేక స్థానం -భూములకు శాశ్వత గుర్తింపు నెంబర్**

**తిర్యాణి,మే20,సూర్య మేజర్ న్యూస్ :**

రెవెన్యూ పట్టంలో మొదటిసారిగా కార్డు రాబోతుంది. వ్యక్తులకు ఆధార్ కార్డు మాదిరిగా రికార్డులో నమోదు చేసిన భూమికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో భూధార్ కార్డు జారీ చేయనున్నారు. దీన్ని వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు



ఇవ్వనున్నారు. దీంతో సంబంధిత భూమి సమ్మగ వివరాలు తెలుసుకోవచ్చు. ఇది ఎలక్ట్రానిక్ రూపంలో ఉంటుంది. ప్రభత్వం త్వరలో తీసుకురాబోతున్న కొత్త రెవెన్యూ చట్టం (ఆర్ ఓ ఆర్) లో భూధార్ కార్డుకు ప్రత్యేక స్థానం కనిపిస్తోంది. ( మిగితా...2లో )

## బోధనలో

మార్పులు అవసరం

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్,మే20,సూర్య మేజర్ న్యూస్ :**

లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ హై స్కూల్లో మంగళవారం ఉపాధ్యాయులకు 5 రోజుల మండల లెవెల్ శిక్షణ (జైనథ్ మండలం ) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని పలు సూచనలు సలహాలు



చేశారు.మంగళవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలు, భోధన నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, జీవన నైపుణ్యాల పెంపు కొరకై 5 రోజుల మండల స్థాయి వృత్తంతర శిక్షణా లో భాగంగా నిర్వహిస్తున్న శిక్షణలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు.ఈ సందర్భంగా గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు,వృత్యంతర శిక్షణను వినియోగించుకోవాలని జిల్లా పాలనాధికారి ఉపాధ్యాయులను కోరారు. ( మిగితా...2లో )

సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని

## పకడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,20మే,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధాన్ని కఠినంగా



అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని ప్లాస్టిక్ తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, ఇది మానవాళి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా ఇతర జీవరాశులకు కూడా ముప్పుగా మారిందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు ( మిగితా..3లో )

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను

## పకడ్బంధీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,మే20, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 22 నుండి 28వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య లతో కలిసి పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయితీ, రోడ్డు రవాణా సంస్థ అధికారులతో అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల



నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రతి రోజు (ఆదివారం కూడా) ఇంటర్ ప్రధమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ( మిగితా...3లో )

## అమరావది చెరువు పూడిక సమస్యపై

**- చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు వినతిపత్రం**

**రామకృష్ణాపూర్, మే 20, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మత్స్యకారులు అమరావది చెరువు పూడిక గురించి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామికీ తమ సమస్యలపై మంగళవారం వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తరతరాల నుండి వ్యవసాయం, చేపలను పెంచుకుంటూ అమరావతి చెరువులో జీవనం సాగించుకుంటున్నాము, గత 15 సంవత్సరాల కిందట ఆర్కే పి ఓ సి ఏర్పడిన నుండి ఓసి మట్టి చెరువులోనికి వచ్చి చెరువు యొక్క లోతు సుమారుగా నాలుగు మీటర్లు తగ్గడం జరిగింది చెరువులో నీటి విస్తీర్ణం తగ్గి రెండు పంటలను రైతులు పండించలేక, మత్స్యకారులు చేపల పెంపకం కొనసాగాక నష్టం జరుగుతుంది గత మూడు సంవత్సరాల నుండి సింగరేణి యాజమాన్యంతో తమ సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ తమను పట్టించుకోవడంలేదని స్థానిక ఎమ్మెల్యేగా మా సమస్యపై మాట్లాడి అమరావది చెరువును పునర్ వైభవం తీసుకురావాల్సిందిగా ఎమ్మెల్యే కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ రెడ్డి, పల్లె రాజు, వడ్నాల శ్రీనివాస్ మత్స్యకారులు అధ్యక్షులు నూనె శ్రీనివాస్, ఉప్పలయ్య, రామ్మూర్తి, సదానందం, చక్రపాణీ. పాల్గొన్నారు.








భూభారతి చట్టం

# ప్రజలకు అంకితం

**- రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు**

**- భూభారతి చట్టం దేశానికే ఆదర్శం**

**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మంచిర్యాల ప్రతినిధి,మే 20,సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 ప్రజలకు అంకితం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం భూభారతి చట్టంలో భాగంగా పైలట్ మండలం గా ఎంపిక చేసిన జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు గడ్డం వినోద్, గడ్డం వివేకానంద లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల అవసరాలను తీర్చి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల అభిప్రాయం మేరకు దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలో అధికారులు భూ సమస్యల పరిష్కారం పై అధ్యయనం చేసి, రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం అయిన తర్వాత ప్రజల అభిప్రాయం సేకరించి, చట్టంలోని చిన్నచిన్న తప్పులను సవరించి ఏప్రిల్ 14వ తేదీ రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం భూభారత్ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలను పైలట్ మండలాలుగా ఎంపిక చేసి, తదుపరి మిగిలిన 28 జిల్లాలలో పైలట్ మండలాలుగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఎంపిక చేసిన 4 పైలట్ మండలాలలో సమస్యలను జూన్ 2వ తేదీలోగా శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో పైలెట్ మండలంగా ఎంపికైన భీమారం మండలంలో 2 వేల 200 దరఖాస్తులు రాగా ఇందులో దాదాపు 1 వేయి 100 దరఖాస్తులు సాదాబైనమాకు సంబంధించి ఉన్నాయని తెలిపారు. కోర్టు సెలవుల అనంతరం సమస్యలు పరిష్కరించి సాదా బైనమా దరఖాస్తులను పూర్తి చేస్తామని తెలిపారు. ధరణి 2020లో సాదా బైనమాలకు సంబంధించి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కోర్టులకు వెళ్లవలసి వచ్చిందని, భూభారతి చట్టంలో ఈ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ, అటవీ సంబంధిత భూములపై నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు శాఖల సంయుక్త సర్వే నిర్వహించి శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని, జిల్లాలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న వారిలో అర్హులైన నిరుపేదలను గుర్తించాలని తెలిపారు. ధరణిలో సమస్యల పరిష్కారానికి అవకాశం లేకుండా ఉందని, భూ భారతి చట్టంలో మండల తహసిల్దార్, రాజస్వ మండల అధికారి, కలెక్టర్, సి.సి.ఎల్.ఎ. స్థాయిలలో సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. క్రింది స్థాయిలో సమస్య పరిష్కారంపై సంతృప్తి లేని పక్షంలో పై స్థాయిలో అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. రాబోయే రోజులలో రిజిస్ట్రేషన్ సమయంలో సరిహద్దులతో పాటు, సర్వే మ్యాప్ లతో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని, పట్టాదారు పాసుపుస్తకాలలో సైతం ఈ మ్యాప్ ను ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించి, పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా, ప్రజలు కోరుకునే చట్టంగా రూపొందించబడిందని తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి తహసిల్దార్ స్థాయి అధికారులు మండల పరిధిలో పర్యటించి గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉన్నట్లుగానే ప్రతి రైతుకు భూధార్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రైతుకు భూధార్ ఖాతా నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లావుని పట్టా, ఇనాం భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అన్యాక్రాంతానికి గురైన పేదల భూములను వెనక్కి తీసుకొని పేదలకు అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే, ఆ విషయం నిజమని తేలితే అట్టి అధికారిపై చర్యలు తీసుకుని అంశాన్ని కూడా చట్టంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగిన ప్రజలకు పూర్తి భద్రత కల్పించే విధంగా చట్టాన్ని తయారు చేయడం జరిగిందని, అమలు చేసే బాధ్యత అధికారులదేనని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఎంతో మంది అధికారులు రైతు కుటుంబం నుండి వచ్చిన వారేనని, రైతుల కష్టాలను తొలగించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ ప్రతిష్టను పెంపొందించేలా పనిచేయాలని తెలిపారు. నిరుపేదల కోసం నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని, ఈ నెలాఖరులోగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వచ్చే మూడున్నర సంవత్సరాల కాలంలో మొత్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, సన్న బియ్యం, రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా సుమారు 8 వేల కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గంలో 4 వేలమంది యువతకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా సౌర వికాసం పథకాన్ని ప్రారంభించి 12 వేల 500 ఓట్ల రూపాయలతో గిరిజనులకు బోర్, మోటార్, సౌర విద్యుత్ తో పాటు స్ప్రింక్లర్లను అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి గిరిజన ప్రాంతానికి వర్తిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

వ్యక్తులకు ఆధార కార్డు

## భూములకు భూధార్ కార్డు..!!

**- కొత్త రెవిన్యూ చట్టంలో భూధార్ కార్డుకు ప్రత్యేక స్థానం -భూములకు శాశ్వత గుర్తింపు నెంబర్**



Farmer Registration Form

Farmer Enrolment number: 36_508_4442_572586_005075

Farmer Photograph

Farmer Details

| | |
|---|---|
| Farmer Name as per Aadhaar in English: Kuthuru Anoop Reddy | Farmer's Name in Local Language: కూతురు అనూప్ రెడ్డి |
| Gender: Male / Caste Category: Others | Date of Birth: 25/07/1993 / Age: 31 |
| Identifier Name In English: Kuthuru Narasimha Reddy | Identifier Name in Local Language: కూతురు నరసింహ రెడ్డి |

Contact Details

| | |
|---|---|
| Mobile Number: 8008943536 | Email Address |

Farmer Bank & Additional Details

| | |
|---|---|
| Farmer Pan Number | Minority Religion |
| Kisan Credit Card Number (KCC) | Kisan Credit Card Amount |
| Kisan Credit Card Bank Name | Bank Name |
| Bank Branch Code | IFSC Code |
| Bank Account Number | Farmer Disabilities: null |

Farmer Residential Details

| | |
|---|---|
| Address In English: 1-58, Nawabpeta, Chigurumamidi Mandalam | Address In Local Language: 1-58, నవాబుపేట, చిగురుమామిడి మండలం |
| Farmer Type: Owner | Occupations: Agriculture, Land owning Farmer |

Land Ownership Details

**మొదటి పేజీ తరువాయి...**

ఈ చట్టం అమల్లోకి రాగానే రెవెన్యూ శాఖ రికార్డుల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కమతానికి (భూమి)కి భూధార్ నెంబరు కేటాయించనున్నారు. అయితే ఇది తాత్కాలికంగానే ఉంటుంది. భూములు రీ సర్వే చేసిన తర్వాత శాశ్వత గుర్తింపు నెంబరు జారీ చేస్తారు. కొత్త ఆర్ ఓ ఆర్ -2024 చట్టం అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటండని రెవెన్యూ, న్యాయ నిపుణులు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. భూ కమతానికి 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్ )ను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేసే లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రతి రైతు తన భూముల వివరాల సమాచారం ఫార్మర్ రిజిస్టర్లో నమోదవుతుంది. ఇది దయజమాని, స్థానం, విస్తీర్ణం, తదితర వివరాలను సులభంగా గుర్తించేందుకు ఉపయోగపడుతుంది. భూమి ఉపయోగాన్ని నిర్ధారించడం, అక్రమాలు అక్రమ కట్టడాలను నివారించడానికి దోహపడుతుంది. విశిష్ట గుర్తింపు సంఖ్యలతో భూములకు బ్యాంకింగ్ బీమా వ్యవస్థలతో సులభంగా అనుసంధానం చేయవచ్చు. భూ యజమాని హక్కుల గుర్తింపు, భూ వివాదాలను అరికట్టి పారదర్శకతను పెంచేందుకు ఆస్కారం ఉంటుంది. భూ వివరాలను సుల భంగా భద్రపర్చడం సులభమవుతుంది. కమతాలకు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిం చడంతో భూమికి గుర్తింపు ఇచ్చినట్లు అవుతుంది.

**ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఎలాగానో ప్రతి భూమికి భూదార్ కార్డ్**



**వినయ్ రెడ్డి తిర్యాణి మండల వ్యవసాయ శాఖ అధికారి**

ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఎలాగానో ప్రతి భూమికి భూదార్ కార్డ్ అలగా ఉండనుంది కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని తీసుకువచ్చింది ప్రతి భూమికి 11 అంకెలతో కూడిన ఒక విశిష్ట సంఖ్యను ఇవ్వనుంది తిర్యాని మండలంలో మే 5వ తారీఖు నుండి ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది మండలంలో 8750 మంది రైతులు ఉండగా ఇప్పటివరకు కేవలం 20 శాతం మంది మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారని మిగిలిన 80 శాతం మంది రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలన్నీ ఈ భూదార్ కార్డ్ నెంబర్ ద్వారానే అమలవుతాయి

---

## బోధనలో మార్పులు అవసరం

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర స్థాయిలో పొందిన శిక్షణను తరగతి గదికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందనే విషయాన్ని తెలియజేస్తూ ఉపాధ్యాయులంతా తరగతి గదికి నిత్య నూతనంగా వెళ్లాలని సూచించారు. విద్యార్థుల నమోదుతో పాటు గుణాత్మక విద్యలో సమూల మార్పులు తెచ్చి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. మార్పుల కనుగుణంగా ఉపాధ్యాయులు నూతన విధానంలో భోధన చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రేరణాత్మక సందేశాన్ని పాటల రూపంలో ప్రదర్శించిన తీరును మెచ్చుకున్నారు.20 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు 5 రోజులపాటు సాగే ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్‌ల ద్వారా మండల లెవెల్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో ఉపాధ్యాయులు నేర్చుకున్న ప్రతిభా పాఠవాలను విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ప్రతిభ, ఫలితాలు సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు.ఉపాధ్యాయులు 5 రోజుల శిక్షణను శ్రద్ధతో విని అన్ని అంశాలపై పట్టు సాధించాలని, అవగాహన చేసుకొని విద్యార్థులకు మెరుగైన విద్య ను అందించాలని అన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో గత 3 సంవత్సరాల నుండి ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని, ప్రతీ ఒక్కరూ ఇంగ్లీష్‌లో ప్రతీ సబ్జెక్టు పై ప్రావీణ్యం పొంది విద్యార్థులకు బోధన చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా భవిత సెంటర్, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని



సూచించారు.ఆంగ్ల భాష,గణితం సబ్జక్ట్స్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు. ఇంగ్లీష్, ఈవిఎస్ సబ్జెక్టులను ఇంగ్లీష్‌లోనే ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు.ప్రతి పాఠశాలలో ఏఐ ప్రారంభించడం జరుగుతుందని, వెనుకబడిన పిల్లల పై ప్రత్యేక దృష్టి సారించి మంచి విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.అలాగే ఈ ఏడాది అప్పర్ ప్రైమరీ స్కూల్ నుండే ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్,సుజిత్ ఖాన్, ప్రోగ్రాం అధికారులు, రిసోర్స్ పర్సన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

మొదటి పేజీ తరువాయి...

ఉదయం పరీక్షకు 8 గం.ల నుండి, మధ్యాహ్నం పరీక్షకు 1.30 గం.ల నుండి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని



తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 11 పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ విద్యా సంస్థలలో, 5 పరీక్షా కేంద్రాలు ప్రైవేట్ విద్యా సంస్థలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రథమ సంవత్సరం జనరల్ పరీక్షకు 3 వేల 222 మంది, ఒకేషనల్ పరీక్షకు 296 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ పరీక్షకు 1 వేయి 740 మంది, ఒకేషనల్ పరీక్షకు 235 మంది మొత్తం 5 వేల 514 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, సీనియర్ ప్రిన్సిపల్, సీనియర్ లెక్చరర్ అధ్వర్యంలో జిల్లా పరీక్ష కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, 1 ఫ్లయింగ్ స్కాడ్, 1 సిట్టింగ్ స్కార్, మంచిర్యాల పరిధిలోని పరీక్షా కేంద్రాలకు 2 కస్టోడియన్లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144, 163 సెక్షన్లు అమలు చేయాలని, పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రశ్న, జవాబు పత్రాల తరలింపులో పోలీసు శాఖ సమన్వయంతో జాగ్రత్త వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సరిపడే ఫర్నిచర్, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పంచాయతీ శాఖ అధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని, పరీక్ష సమయానికి అనుగుణంగా విద్యార్థుల కొరకు బస్సులు నడిపించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు ..ఎస్సై మధుకర్

**కెరమెరి. సూర్య మేజర్ న్యూస్**

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని ఎస్ఐఎస్ మధుకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మందులు విత్తనాల దుకాణ యజమానులతో అవగాహన సదస్సు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న



రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని,పర్యావరణంపై ప్రభావం పడుతుందన్నారు.నకిలి విత్తనాల వాడకం వలన ఆనారోగ్య సమస్యలు సైతం ఉత్పన్నం అవుతాయని అన్నారు.రైతులకు నకిలి విత్తనాలను కాకుండా వ్యాపారస్తులు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని అన్నారు. వ్యాపారస్తులు తమ స్వార్థం కోసం నకిలీ విత్తనాలు విక్రయించి రైతుల జీవితాలతో ఆడుకుంటే ఉపేక్షించేది లేదన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన, కొనుగోలు చేసిన ఎవరికైనా తెలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో విక్రయ వ్యాపారులు వెంకటస్వామి.వికార్, రామకృష్ణ, ఫయాజ్,తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...



నిర్వహించాలని, మహిళా స్వయం సహాయక సంఘాల సహకారంతో ఈ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పంచాయతీ స్థాయిలో ప్లాస్టిక్ నిషేధానికి అనుగుణంగా తీర్మానాలు చేయాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వేరుగా సేకరించి సెగ్రిగేషన్ చేయాలని, కలెక్టరేట్‌లో ఇప్పటికే స్టీల్ నీళ్ల సీసాలను వినియోగంలోకి తీసుకొచ్చామని వివరించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల తయారీ, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘించిన వారికి జరిమానాలు, వ్యాపార లైసెన్సులను రద్దు చేయడం సహ చట్టపరమైన చర్యలకు వెనుకాడరాదని అధికారులను హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న సంస్థలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం పెంచాలని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ సంచుల తయారీ కేంద్రాలను మహిళా సంఘాలచే ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి,కోమల్ రెడ్డి,జడ్పి సిఈఓ గోవింద్, డిఆర్డీఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, జగదీశ్వర్ గౌడ్,రాజేష్ కుమార్,ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి యువతి వివాహానికి పుస్తెలు మట్టెలు అందజేసిన శ్రీధర్

**బెల్లంపల్లి, మే 20, సూర్య మేజర్ న్యూస్:**

పేదింటి యువతి వివాహానికి పుస్తెలు, మట్టెలు నిత్య స్పిటల్ నిర్వాహకుడు కొమురవెల్లి శ్రీధర్ అందజేసి మానవత్వాన్ని చాటు కున్నారు. బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామంలో మంగళ



వారం జరిగిన పేదింటి యువతి జంగిడి కీర్తన వివాహానికి శ్రీధర్ హాజరయ్యారు.ఆయువతి కుటుంబం కు కనీసం తన బిడ్డకు పెళ్లి చేసే స్తోమత లేక పోవడంతో మాజీ జెడ్పీటీసీ కార్యూరి రాంచందర్ సూచన మేరకు ముందుకు వచ్చిన శ్రీధర్ ఆయువతి వివాహానికి పుస్తెలు,మట్టెలు అందజేసి మానవత్వాన్ని చాటు కున్నారు. దీంతో యువతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు పెళ్లికి ఎవరైనా పెద్దలు శ్రీధర్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినజిల్లా టీఎన్జీవో నాయకులు

**మంచిర్యాల టౌన్,మే 20,సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారం టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను వివరించారు. మంచిర్యాల మున్సిపాలిటీ ఇటీవల కార్పొరేషన్ గా ఉన్నతీకరణ జరిగిన సందర్భంగా ఇక్కడ ఉద్యోగులకు నూతన హెచ్ఆర్ఏ ప్రకటించాలని కోరారు. (1). పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లను వెంటనే విడుదల చేయాలి. (2) పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని. (3) పిఆర్సి కమిటీ నివేదిక తెప్పించుకొని 51%తో వేతన సవరణ చేయాలని. (4)ఈహెచ్ఎస్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సి పి ఎస్ తొలగించాలి. (5) జీ ఓ 317 ను సమీక్షించి స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని. (6)సిపిఎస్,యూపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని. (7) చాలా కాలం నుంచి పెండింగ్లో ఉన్న ఇతర 57 డిమాండ్లను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా టీఎన్జీవో పక్షాన కోరారు. మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీ భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,కెజియారాణి రామ్ కుమార్,నరేందర్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,మందమరి యూనిట్ అధ్యక్షులు సుమన్, కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా మన్యు సూక్త పాశుపత హోమం

### - భక్తి ప్రపత్తులతో సంక్షేప రామాయణ హవనం


**మందమర్రి, మే 20, సూర్య మేజర్ న్యూస్.**



ఆరోగ్యం, సంపద, శ్రేయస్సు, దృష్ప్రభావాలు, కర్మ ప్రభావాలు, జాతకంలోని ప్రతికూల ప్రభావలు, ఏమైనా దోషాలు ఉంటే తొలగిపోయేందుకు మన్యు సూక్త పాశుపత హోమం నిర్వహించారు. శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి రజతోత్సవ వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణంలో మంగళవారం భక్తి ప్రపత్తులతో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో సంక్షేప రామాయణ హవనం నిర్వహించారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి ప్రవచనాలు అందిస్తూ బ్రహ్మ కోరిక మేరకు వాల్మీకి రామాయణం రాశారని చెప్పారు. 16 రకాల సద్గుణాలు కలిగిన మహాపురుషుడు శ్రీ రాముడు అయిన సందర్భంగా రామాయణం గ్రంథం రూపంలో లిఖించబడిందని జీయర్ స్వామి స్పష్టం చేశారు. యాగశాలలో శ్రీ మద్ రామాయణ మహా యాగం ప్రతి రోజూ నిర్వహిస్తున్నందున మిథిలా ప్రాంగణంలో ఉన్న దంపతుల కోసం ప్రత్యేకంగా సంక్షేప రామాయణ హవనం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. 101 శ్లోకాలను వేద పండితులు సంక్షేపంగా పారాయణం చేస్తారని ఉద్బోధించారు. ఏడు



కాండాలు. 24 వేల శ్లోకాలతో నిబిడీకృతమైన రామాయణంలో 5 వందల సర్గలు ఉంటాయని జీయర్ స్వామి వివరించారు. అనంతరం పంచామృతాలు, ఫలాలతో ఆంజనేయ స్వామికి అభిషేకం.. శ్రీ హనుమత్ కవచ హోమం జరిపారు. ఈ కార్యక్రమంలో యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, అనంతచారీ, కుమారా చార్యులు, డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు, నవీన్ చార్యులు, నరసింహ చార్యులు, క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఆలయ ధర్మకర్త దివంగత సురేందర్ రావు సతీమణి లక్ష్మీ తో పాటు వారి కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



## వృద్దాప్యం లో తల్లిదద్రుల బాగోగులు చూసుకోవాలి

### – సిఐ కుమారస్వామి

**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

వృద్దాప్యంలో తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవాలని తాండూర్ సిఐ కుమారస్వామి అన్నారు. భీమిని పిఎస్ పరిధిలోని మల్లిడి గ్రామానికి చెందిన పులుగం రామయ్య అతని భార్య బక్కమ్మ వారికి ఉన్న నలుగురు



కొడుకులు పట్టించు కోవటంలేదని సిఐకి తెలపడంతో మంగళవారం మల్లిడి గ్రానికి సిఐ వెళ్లి వారి ఐదుగురు కుమారులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు భీమిని పోలీసులు మంగళవారం ప్రకటనలో తెలిపారు.ఐదుగురు కుమారులైన రాజయ్య,భూమయ్య,తిరుపతి, శ్రీనివాస్,సతీష్‌లకుకౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదిి?

### డబ్బులకు లోకం దాసోహం, అటవీ అధికారుల తీరు ప్రశ్నార్ధకం?

**కాగజ్నగర్, మే 20 , సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీంఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ ఫారెస్ట్ డివిజన్లోని వన్యపానుల సంరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిధులను పక్కదోవ పట్టిస్తూ వన్యప్రాణులను సంరక్షించడంలో విఫలం చెందారు. అని పలువురు ఆరోపిస్తున్నారు,కాగజ్‌నగర్ అటవిశాఖ డివిజన్ కార్యాలయంలో. మంగళవారం ఎఫ్డీపీటీ శతారాం, డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్డేవాల్, మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం పెంచికల్పేట్ మండలం ఎల్లూర్ అటవీ



ప్రాంతంలో మృతి చెందిన పెద్దపులి చర్మం, గోర్లను స్వాధీనపరచుకున్నమని తెలిపిన అటవిశాఖ అధికారులు, దహేగాం మండలం చిన్న రాస్పల్లి గ్రామంలో పెద్దపులి చర్మం, గోర్లు లభ్యం, అయ్యాయి అని, కే 8 పులి అన్నది ప్రచారంలో ఉంది... కాని ఫోరెన్సిక్ నివేధిక అనంతరం మృతి చెందిన పులి ఏదన్నది తెలుస్తుంది,అని అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని వెల్లడించిన ఎఫ్డీపీటీ శాంతారాం, డీఎఫ్ఓ నీరజ్ టిబ్డేవాల్ ఈ విషయమై పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేకపోయిన ఉన్నతాధికారులు. అసలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు, అటవీ సంరక్షణ కొరకు, వన్యప్రాణుల సంరక్షణ కొరకు, ఎన్ని నిధులు ప్రతి సంవత్సరం కేటాయిస్తున్నారు,? వాటి వివరాలు వెల్లడించాలి? అందులో ఎవరెవరికి ఎంత వాటా పోతుంది? మరి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వము వన్యప్రాణుల సంరక్షణ కొరకు ఎన్నో నిధులు కేటాయిస్తూ వాటి సంరక్షణ కొరకు ఎంతో కృషి చేస్తుంది. కానీ స్థానికంగా ఉన్న అటవీ సిబ్బంది కొన్ని ప్రలోభాలకు లోబడి, లంచాలకు అలవాటు పడి ,పర్యావనానికి, వన్యప్రాణుల సంరక్షణకు విఘాతం కలిగిస్తూ అన్యాయం చేస్తున్నారు? ఎన్నో నిధులు వెచ్చిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వన్యప్రాణాలను సంరక్షించాలని తాపత్రయపడుతుంటే స్థానిక యంత్రాంగం సరియైన రీతిలో శ్రద్ధ వహించకుండా ఫారెస్ట్ వాచర్లు, బీట్ ఆఫీసర్లు, గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే అధికారులను తమ వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ వన్యప్రాణుల సంరక్షణ కొరకు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన

### – ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, మే 20, సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఇచ్చోడ మండలానికి చెందిన నందే నందిని



కి 43 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, రమేష్, నజీర్, సవాయి తదితరు ప్రజలు ఉన్నారు.

### ఘనంగా అభయాంజనేయ స్వామి

## వార్షికోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, మే 20, సూర్య మేజర్ న్యూస్.**





రామకృష్ణాపూర్ పట్టణంలోని రామాలయం చౌరస్తాలో అభయాంజనేయ స్వామి 19 వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పలు కాలనీల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

### జగదాంబ దేవి రామారావు విగ్రహాల ప్రతిష్టాపన

## మహొత్సవానికి రావాలని ఎమ్మెల్యేకి ఆహ్వానం

**నేరడిగొండ మే 20 సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని సేవా నగర్ గ్రామంలో శ్రీ జగదాంబ దేవి రామారావు విగ్రహాల వశిష్టాపన మహొత్సవానికి



రావాలని మంగళవారం రోజున ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో సేవాలాల్ యూత్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 27,28. నాడు ఈ పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సేవాలాల్ యూత్ సభ్యులు తెలియజేశారు

## మంచిర్యాల జిల్లా ఆర్ ఎం పి.పి ఎంపిల ఏకగ్రీవ ఎన్నిక

**మంచిర్యాల, మే 20, సూర్య మేజర్ న్యూస్:**

ఆర్ ఎం పి, పి ఎం పి మంచిర్యాల జిల్లా కమిటి ని పట్టణంలోని ఆర్ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఏకగ్రోవంగా



ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొద్దుల శ్రీనివాస్, కార్యదర్శిగా చుంచు శంకర్ వర్మ, కోశాధికారి బైరి శ్రీనివాస్ ఎన్నిక కోవడం జరిగిందని, ముఖ్య సలహా దారులు నూతి ధనుంజయ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ టి. ప్రకాష్ రావు, అన్ని మండల ఆయక్షులు ప్రధాన కార్యదర్శిలు కోశాధికారులు ఆర్ ఎం పి లు బారి సంఖ్యలో పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మ ఆలయం వద్ద నీటి కటకట

**సారంగాపూర్,ఏప్రిల్ 21,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ప్రసిద్ధ ఆలయం అడెల్లి మహా పోచమ్మ వద్ద నల్లాలు పని చేయకపోవడంతో భక్తులు నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాటర్ ట్యాంక్ పైప్ లైన్ లీకేజీ తో నల్లాలు పని పనిచేయకపోవడంతో నీటి కొరత ఏర్పడింది.కోనేరు దగ్గర ఉన్న నల్లాలు కూడా పనిచేయకపోవడంతో స్నానాలు చేసేందుకు భక్తులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.నల్లాల దగ్గర నీళ్లు రాకపోవడంతో వంట చేసుకోవడానికి,వంట పాత్రలను శుభ్రం చేయడానికి సైతం ఫిల్టర్ నీళ్లను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధ్యమైనంత తొందరలో మరమ్మతులు నిర్వహించి నిటి సదుపాయాన్ని పునరుద్ధరించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

### టీలా కార్యక్రమములో

## పాల్గొన్న ఆడే గజేందర్

**నేరడిగొండ మే 20. సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సవర్గం గ్రామానికి చెందిన మోతిలాల్ కుమారుని టీల కార్యక్రమములో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే



గజేందర్ పాల్గొని దీవించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసిన డీసీసీ అధ్యక్షులు.

**నిర్మల్ మే 20, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ శాసనమండలి సభ్యురాలు విజయశాంతిని హైదరాబాద్ లోని ఆమె నివాసంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి



రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

## జాన్సన్ నాయక్ పై అక్రమ కేసు నమోదు కక్ష సాధింపు చర్యే : బీఆర్ఎస్ కార్యదర్శి సులువ జనార్ధన్

**జన్నారం, మే 20, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ పై పెట్టిన అక్రమ కేసు కక్షపూరిత చర్యేనని, దీనిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఇక కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ ఎద్దేవా చేశారు. మంగళవారం జన్నారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సులవ జనార్ధన్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల పక్షాన పోరాడుతున్న జాన్సన్ నాయక్ పై అక్రమ కేసు బనాయించి సంతోషపడుతున్నారని, ప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిన జాన్సన్ నాయక్ ప్రజల పక్షాన నిలబడి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తిరుగుతుంటే తట్టుకోలేని కాంగ్రెస్ నాయకులు అధికార బలంతో అక్రమ కేసులు బనాయించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఈ కేసులతో భయపడే ప్రసక్తే లేదని మరింత ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా మండల నాయకులు సిటీమల భరత్ కుమార్, సాయిని ప్రసాద్ నేత, సుతారి వినయ్ కుమార్, ఫజల్ ఖాన్, మున్వర్ అలీ ఖాన్, జాడి గంగాధర్, బోర్లకుంట ప్రభుదాస్, భూతం శ్రీనివాస్, భరత్ నాయక్ తదితరులు ఉన్నారు.

## జాన్సన్ నాయక్ పై అక్రమ కేసు సిగ్గు చేటు

### - ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**పెంబి, మే 20,సూర్య మేజర్ న్యూస్:**

బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ పై అక్రమ కేసు పెట్టి అధికార పార్టీ కక్ష సాధింపు చర్యకు పాల్పడుతుందని బిఆర్ఎస్ పార్టీ పెంబి మండల అధ్యక్షులు సల్ల



నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పెంబి మండల కేంద్రం లో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడారు. 17 నెలల తర్వాత జాన్సన్ నాయక్ పై కేసు పెట్టడం కక్ష సాధిస్తున్నారని అన్నారు. శాసన సభ ఎన్నికల్లో ఓడిపోయినా కూడ నిరంతరం నియోజకవర్గ ప్రజలతో మమేకం అవుతూ,సమస్య పరిష్కారానికి కృషి చేస్తూ ఆదరణ పొందడంతోనే అధికార పార్టీ ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గంగారెడ్డి, పెంబి మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్,నాయకులు సుతారి మహేందర్,గోదూరి సరోజ,విలాస్,గాండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**బెల్లంపల్లి, మే 20, సూర్య మేజర్ న్యూస్:**

గత రెండు రోజుల క్రితం కాసిపేట మండలంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రం పటం దగ్ధం చేయడం జరిగింది. ఈ దుశ్చర్యని ఖండిస్తూ ఈరోజు కాసిపేట మండలంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి అనంతరం ప్రధాని చిత్ర పఠాన్ని దహనం చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఎసిపి కి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఒక వైపు ప్రపంచ దేశాలు నరేంద్ర మోదీ ని ప్రశంసిస్తూ భారత దేశం వైపు చూస్తుంటే మన దేశంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశ ప్రతిష్టకు చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా ప్రవర్తించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. దళితులను చిన్నచూపు చూసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, దళితుల ఆరాధ్య దైవం అయినా అంబేద్కర్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, 70 సంవత్సరాలు భారత దేశంలో అధికారంలో ఉండి దేశం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ కు కనీస గౌరవం కల్పించని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దళితుల కోసం పోరాడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే నాయకులు నరేంద్ర మోదీ అని గుర్తు చేశారు. అంబేద్కర్ పుట్టినప్పటి నుండి వారు తిరిగిన పలు ప్రదేశాలను పంచ తీర్థలుగా తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోదీ దే అని, అలాంటి గొప్ప మహానుభావుని చిత్ర పఠాన్ని దహనం చేసిన వారి మీద వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల రానున్న రోజుల్లో ఈ దుశ్చర్య కి ప్రతీ చర్య చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ, పులుగం తిరుపతి, కోయాల్కర్ గోవర్ధన్, శ్రీ క్రిష్ణ దేవరాయలు, కోడి రమేష్, రాచర్ల సంతోష్, మండల అధ్యక్షులు సూరం సంపత్, గజ్జెల్లి రాజకుమార్, ధార కళ్యాణి, దూడపాక భరత్, కొంక సత్యనారాయణ, అంగలి శేఖర్ తదితరులు సీనియర్ నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇళ్ళు కు శంకుస్థాపన

**కడెం,మే 20, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ శాసనసభ సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మంగళవారం కడంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, కడం తాసిల్దార్, ఎంపీడీవోల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ళు యొక్క నమూనా నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్నీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేరుతుంది అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రదర్శకంగా జరుగుతుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్,పాక్స్ చైర్మన్ శైలజరమేష్‌రావు,కడెం మండలఅధ్యక్షులు మల్లేష్ యాదవ్,జిల్లా నాయకులు సతీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాజిద్ ఖాన్,లక్ష్మణ్ ,రాజు, యాదగిరి,లచ్చన్న ,సలీం,శంకర్,వెంకటి,రాజేశ్వర్,ధర్మయ్య , దేవేందర్ గౌడ్, గంగాధర్,డి శంకర్,గంగాధర్ గౌడ్,మల్లేష్, మల్లయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.


# కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం

**మందమర్రి, మే 20, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం కోసం మొదటి నుండి కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తుందని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పిసిసి సెక్రటరీ రాంభూపాల్ లు స్పష్టం చేశారు. చెన్నూర్ శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకట స్వామి ఆదేశానుసారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సంస్థాగత ఎన్నికల సమావేశంలో మందమర్రి బ్లాక్ కు సంబంధించి సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మందమర్రి పట్టణ, మండలంలోని క్యాతనపల్లి పట్టణ, మండల అధ్యక్షులు, పట్టణ, గ్రామ కమిటీ, వార్డు అధ్యక్షుల కొరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయిల్



ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పిసిసి సెక్రటరీ రాంభూపాల్ విచ్చేసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ సంస్థ గత ఎన్నికలలో ప్రక్రియలో భాగంగా 2017 సంవత్సరం కన్నా ముందు నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అప్పటి అధికార పార్టీపై ధర్నాలు రోడ్డు రాస్తారోకోలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని వారు స్పష్టం చేశారు. పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా సముచిత స్థానం కలుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్లాక్ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు రామకృష్ణాపూర్ క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు మందమర్రి మండల



అధ్యక్షులు వివిధ గ్రామాల నాయకులు పట్టణాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా

## బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులుగా కాంపల్లి సతీష్

**బెల్లంపల్లి, మే 20, సూర్య మేజర్ న్యూస్:**

మాదిగ హక్కుల దండోరా కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా బెల్లంపల్లి పట్టణ కమిటిని మంగళవారం ఏకగ్రీవంగా




ఎన్నుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సి కమ్యూనిటీ హాల్లో మాదిగ హక్కుల దండోరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి, ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా కమిటిల సమక్షంలో పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటి వివరాలు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కాంపల్లి సతీష్ మాదిగ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గద్దల కుమార్ మాదిగ, రాష్ట్ర, జిల్లా కమిటిల ఆదేశానుసారం పనిచేసి, జాతి ఐక్యత కోసం కృషి చేయాలని, ఉద్యమ కమిటీల నిర్మాణం కార్యక్రమాల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించాలని, నూతన కమిటికి మాదిగ హక్కుల దండోరా శ్రేణులందరు సహకరించాలని కోరారు.

## ఊపిరి ఆడక 28 రోజుల పసిపాప మృతి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిద్రిస్తున్న సమయంలో చిన్న పాప పై కన్న తండ్రి పడుకోవడం తో పాప చనిపోయిన ఘటన ఖానాపూర్ పట్టణంలో చోటు చేసుకోవడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుబాష్ నగర్ ఖానాపూర్ పట్టణానికి కు చెందిన అలకుంట సుజాత అను ఆమెకు గత 28 రోజుల క్రితం ఆడ పాప పుట్టినది . అయితే అలకుంట సుజాత భర్త అయిన అలకుంట శేఖర్ అను నతను మద్యం తాగి వెళ్ళి తన భార్యను వారి ఇంటికి పంపమని గొడవ పడేవాడు. సోమవారం రోజు అలకుంటా సుజాత తన చంటి పాపను తీసుకొని మంచం పైన పడుకోగా, మంగళవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో ఆమె భర్త అలకుంటా శేఖర్ ఇంటికి వెళ్ళి ఆమె భార్య పడుకున్న మంచంపై పడుకున్నాడు. అయితే ఆమె భార్య పక్కన చంటి పాప ఉందని తెలిసి, అతను పడుకుంటే తన పాప ఊపిరి ఆడక చనిపోతుందని తెలిసి కూడా, అతను చంటి పాపపై నిర్లక్ష్యంగా పడుకోవడంతో ఆమెకు ఊపిరి ఆడక చంటి పాప చనిపోయినది అని పోలీసులు తెలిపారు. అలకుంటా సుజాత తల్లి అల్లెపూ రాజమణి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ సిఐ అజయ్ మరియు ఖానాపూర్ ఎస్సై గైక్వాడ్ రాహుల్ ఒక ప్రకటనలో తెలిపినారు.




### మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో

## బిటెక్ విద్యార్థిపై దాడిని ఖండిస్తూ నిరసన

**బెల్లంపల్లి మే 20, సూర్య మేజర్ న్యూస్:**

మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షుడు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ మాదిగ ఆదేశాల మేరకు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ హాజరై మాట్లాడుతు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బి టెక్ విద్యార్థి నీ కులం పేరుతో దుషిస్తే అలా కులం పేరుతో దుషించవద్దు అన్నందుకు అతనిపై రాడ్లతో కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసిన కొందరు అగ్రకుల దురహంకరంతో ఆ విద్యార్థి నోట్లో మూత్రం పోసి సభ్య సమాజం తల దించుకునేలగా చేసిన ఈ సంఘటనను మాదిగ హక్కుల దండోరా తీవ్రంగా ఖండిస్తుందని, ఇంత దారుణంగా ఆ విద్యార్థిని హింసించిన దుండగులు పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.దాడి చేసిన వారి వెనకాల ఎంతటి గొప్ప వారు ఉన్న. రాజకీయ, దన, పలుకుబడి ఉన్నాకూడా ఎవ్వరినీ కూడా వదలకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ దేశంలో రాష్ట్రంలో ప్రతి రోజు ఏదో ఒక రాష్ట్రంలో దళిత అణగారిన వర్గాల పైన ఇలాంటి దాడులు సర్వసాధారణమైనవి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని, అలాగే దళిత స్త్రీల పైన అత్యాచారాలు హత్యలు, మానభంగాలు ఏదో ఒక చోట నిత్యం జరుగుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా దళితుల మీద దాడులు హత్యలు, హత్యారాలు చేసిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తేవాలని,వారికి వెంటనే శిక్షలు పెడేలాగ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాము అన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**బేల, మే 20, సూర్య మేజర్ న్యూస్ :**

యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సామ రూపేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన శిబిరానికి మండలంలోని అభిమానులు, పార్టీ కార్యకర్తలు, యువకులు తరలివచ్చి స్వచ్ఛందంగా భారీ ఎత్తున రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ హాజరై కేక్ కట్ చేసి సామ రూపేష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

